

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,12 నవంబర్ 2025

8 పేజీలు




# పారిశ్రామిక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

## - పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ








**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, పరిశ్రమల స్థాపనకు కాకినాడలో ఉన్న ప్రత్యేక వనరులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ పేర్కొన్నారు.

మంగళవారం కాకినాడ యాంకరేజ్‌పోర్ట్‌వద్ద జిల్లా పరిశ్రమలు, ఏపీఐఐసీ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశ్రమలు- ఉపాధి కల్పన ప్రత్యేక కార్యక్రమంలో కాకినాడ జిల్లాఇన్చార్జి మంత్రి పి.నారాయణ.. జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం,కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడికొండబాబు ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా కనిగిరి, పెదఈర్లపాడు నుంచి కాకినాడ జిల్లాలో 4 ఎంఎస్ఈలకు వర్చువల్‌గా శంఖుస్థాపన చేశారు. అనంతరం కాకినాడ పోర్టులో ఎంఏటీ మెరైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణ, పెద్దాపురంలో సంతోషి మాత కారుగేటర్స్ పరిశ్రమ, తునిలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకి శిలా ఫలకాలను మంత్రి నారాయణ..జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి

- తరువాయి 2లో..

# అక్రమ నిర్మాణాలపై అధికారుల కొరడా

## - కఠిన చర్యలు తప్పవని డిసిపి కృష్ణారావు హెచ్చరిక





అధికారులు కూల్చివేసిన అక్రమ కట్టడం

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని చట్టవిరుద్ధమైన నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. మంగళవారం నగరంలోని 40 మరియు 46 డివిజన్లలోని అక్రమ కట్టడాలను కూల్చివేశారు. నిర్మాణాలపై పలు ఫిర్యాదుల నేపథ్యంలో కదిలిన యంత్రాంగం చట్టవ్యతిరేకంగా ఉన్న నిర్మాణాలకు నోటీసులు ఇచ్చి తొలగించారు. ఈఘటన నగరంలో అక్రమ నిర్మాణదారుల్లో ప్రకంపనలు రేపింది. నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ నుంచిపొందినప్లాన్‌కి వ్యతిరేకంగా నిర్మాణాలు చేయడంతో వాటిని టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కూల్చివేశారు. టిపిఎస్ రమేష్ నాయుడు దగ్గరుండి ఈ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీప్లానర్ కృష్ణారావు తీవ్రంగా హెచ్చరికలు జారీ చేశారు. ప్లాన్‌కి వ్యతిరేకంగా నిర్మాణాలు చేపట్టకూడదని, చట్టవ్యతిరేక నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవడం

- తరువాయి 2లో..

# రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

## - ప్రతీ ధాన్యం బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
## - కట్టుంగలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** ప్రజలకు అనుగుణంగా, రైతులకు అనుగుణంగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. మంగళవారం ఆత్రేయపురం మండలం కట్టంగ లో రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మొంథా తుఫాను వల్లపంట నష్టంఅధికంగా జరిగిందని, నియోజకవర్గంలో 6614 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనావేశారని అన్నారు. రైతులందరికీ న్యాయం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హెక్టార్ వరికి రూ.25వేలు, అరటికి రూ.35 వేలు, మిగిలిన కూరగాయలు పూలతోటలు తదితర పంటలకు రూ.25వేలు నష్ట పరిహారం అందించడం జరుగుతుందన్నారు.

- తరువాయి 2లో..

# పారిశ్రామిక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**మొదటిపేజి తరువాయి**

మంత్రి నారాయణ మాట్లాడుతూ..గత ఐదేళ్లలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదన్నారు. గత ప్రభుత్వం నిర్వాహకం వల్ల ఇక్కడ ఉన్న పారిశ్రామిక వేత్తలు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోయారని ఆయన తెలిపారు. పెట్టుబడిదారులు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా ఉందో లేదో అని మాత్రమే ముందుగా చూసుకుంటారని, గత ఐదేళ్లలో ఏపీలో అరాచక పాలన ఉందని విదేశీ పెట్టుబడిదారులు చెప్పారని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కూడా పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లి వచ్చారని ఆయన తెలిపారు. ఈ పర్యటనల ద్వారా రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నారని, దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 7.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు ఎంతో కీలకం అనే విషయాన్ని గుర్తించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బదులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో గౌరవ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా పాలసీలు తీసుకొచ్చి సబ్సిడీలు కూడా ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, పరిశ్రమల స్థాపనకు కాకినాడలో ఉన్న ప్రత్యేక వనరులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాకినాడ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని కాకినాడ పోర్టు అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో జిల్లాలో పరిశ్రమల స్థాపనకు నూరు శాతం కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 22 జిల్లాల్లో ప్రారంభిస్తున్న ఎంఎస్ఈలకు సంబంధించి కాకినాడ జిల్లాలో ఎంఏటీ మెరైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణ, పెద్దాపురంలో సంతోషిమాత కారుగేటర్స్ పరిశ్రమ,తునిలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీకాంప్లెక్స్‌లకు శంకుస్థాపన చేసుకోవడం చాలాసంతోషంగా ఉందన్నారు. కాకినాడ జిల్లాలో గడిచినఆరు నెలలుగా పరిశ్రమల స్థాపనకు సంబంధించిన దరఖాస్తులు ఒక్కటి కూడా పెండింగ్‌లో లేదన్నారు.ఇందుకు ప్రతినెల సమావేశాలు నిర్వహించి పరిశ్రమల స్థాపనకు అందిన దరఖాస్తులు అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో అనుమతులు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అధిక ప్రాధాన తెలుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో అభివృద్ధిని కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేలా వివిధ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారన్నారు. కాకినాడ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు పుష్కలమైన వనరులు చాలా ఉన్నాయన్నారు. ప్రధానంగా ఇక్కడ ఇప్పటికే స్థాపించిన పరిశ్రమల నుంచి పెద్ద రహదారులకు అనుసంధానం చేసే చిన్న చిన్న రహదారి పనులు త్వరితగతిన పూర్తిచేస్తే మరింత వ్యాపార అభివృద్ధికి దోహదపడుతుందనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎంపీ.. ఇన్చార్జి మంత్రి నారాయణను కోరారు.ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. అమరావతికి క్వాం టం వ్యాలీ, విశాఖపట్నణానికి ప్రసిద్ధ గూగుల్ వంటి గొప్పసమస్థలను తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందన్నారు. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకువచ్చే లక్ష్యంతోఈనెల 14,15తేదీల్లో విశాఖ పట్నంలో 45దేశాల ప్రతినిధులతో పెద్ద ఎత్తున సమ్మిట్ నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.

కాకినాడ పట్టణం శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి - సంక్షేమాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ పరిపాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలను అందించే లక్ష్యంతో పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తుందన్నారు. గతంలో బోట్లు రిపేర్, తయారీ ఇతర మరమ్మతులు కొరకు కాకినాడ చుట్టుపక్కల మత్స్యకారులు ఇతర ప్రదేశాలకు వెళ్లే వారిని ఆయన తెలిపారు. శిధిలమైపోయిన బోటు యార్డును ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని గత 2014-19 పర్యాయంలో కాకినాడ పట్టణంలో తెలుగుదేశం ప్రభుత్వం ఆధ్వర్యంలోని కాకినాడ స్మార్ట్ సిటీలో నూతనంగా బోటు యార్డును నిర్మించడం జరిగిందన్నారు. దీని ద్వారా అనేకమంది కార్మికులకు మత్స్యకారులకు మేలు చేకూరిందని ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అందిస్తున్న ప్రోత్సాహాన్ని పారిశ్రామికవేత్తలు అందిపుచ్చుకోవాలన్నారు. కాకినాడ పోర్టు నుంచి జల రవాణా పెరిగిన నేపథ్యంలో కాకినాడ పోర్ట్ అభివృద్ధిపై అధికారి యంత్రాంగం దృష్టి సారిస్తే కాకినాడ మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్ గణపతి, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, కాకినాడ పోర్ట్ అధికారి ధర్మశాస్త్ర, కాకినాడ ఎంఏటీ మెరైన్ సెక్రెటరీ జె.ఎన్.వి. ప్రసాద్ రాజు, పెద్దాపురం సంతోషిమాత ప్యాకింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ పీవీ వెంకటరత్నం ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో సరికొత్త అధ్యాయం - హెూమ్ స్టే విధానం ప్రారంభం

**- బడ్జెట్ వసతి, స్థానికులకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం**
**- కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడం, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడం లక్ష్యంగా "హెూమ్ స్టే మరియు బెడ్ & బ్రేక్‌ఫాస్ట్ విధానం 2024 -2029"ను ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు . హెూమ్ స్టే యజమానులు 7 సంవత్సరాలపాటు 100 శాతం రా+టూ తిరిగి చెల్లింపు, మొదటి మూడు సంవత్సరాలపాటు ఉచిత రిజిస్ట్రేషన్, అలాగే విద్యుత్, నీరు, చెత్త మరియు ఆస్తి పన్ను రేట్లలో గృహ వినియోగ రేట్లు వర్తించనున్నాయి. పీఎం సూర్యఘర్ యోజన కింద సబ్సిడీపై సౌరశక్తి వ్యవస్థలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించబడింది. అలాగే ముద్రా పథకం ద్వారా తక్కువ వడ్డీ రుణాలు అందుబాటులో ఉంటాయి. ఈ విధానం ద్వారా పర్యాటకులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వసతి లభించడమే కాకుండా, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయనీ కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు..ముఖ్యంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి ఇది నూతన దిశానిర్దేశం అవుతుందని పేర్కొన్నారు.

హెూమ్ స్టేలు ఏర్పాటు చేయాలనుకునే యజమానులు తమ నివాస గృహంలో కనీసం ఒక గది నుండి గరిష్టంగా ఆరు గదుల వరకు పర్యాటకులకు అద్దెకు ఇవ్వవచ్చు అని తెలియ చేశారు.యజమాని తప్పనిసరిగా ఆ ప్రాంగణంలో నివసిస్తూ ఉండాలనీ,హెూమ్ స్టేలో ఏసీ, టీవీ, ఇంటర్నెట్, ఫర్నీచర్, పరిశుభ్ర వాతావరణం,తాగునీరు, భద్రతా సదుపాయాలు ఉండాలన్నారు. హెూమ్ స్టే సమయంలో ప్రతి పర్యాటకుడి గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. స్వదేశ దర్శన్ (గిరిజన పర్యాటక) పథకం కింద ఈ విధానంలో కొత్త హెూమ్ స్టే యజమానులకు రూ.5 లక్షల ప్రోత్సాహకం, పాత హెూమ్ స్టే పునరుద్ధరణకు రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. హెూం స్టే పథకంలో శిక్షణ & నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కూడా ఉంటాయనీ పేర్కొన్నారు. ాూాూా మరియు ఇతర సంస్థల ద్వారా అతిథ్య సేవలు, పరిశుభ్రత, భద్రత, సేవా నాణ్యత అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు, యువతకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ తెలియ చేశారు. ాజు=ా, చీ=ావీ సంస్థలతో భాగస్వామ్యంలో ఆర్థిక మరియు మౌలిక వసతుల మద్దతు ఇవ్వనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. నమోదు మరియు పాలన బాధ్యతలు ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ ఆధ్వర్యంలో ఉంటాయన్నారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ టూరిజం కౌన్సిల్ దరఖాస్తులను పరిశీలిస్తుంది. హెూమ్ స్టే నమోదు చెల్లుబాటు 2 సంవత్సరాలు, తదుపరి పునరుద్ధరణ అవసరం అన్నారు. హెూమ్ స్టేలను సిల్వర్ (ప్రాథమిక సౌకర్యాలు) మరియు గోల్డ్ (ప్రీమియం ప్రమాణాలు) వర్గాలుగా విభజిస్తారు. మరిన్ని వివరాలకు పౌరులు పర్యాటక శాఖ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని జిల్లా పర్యాటక అధికారి పి.వెంకటాచలం తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై అధికారుల కొరడా

**మొదటిపేజి తరువాయి**

జరుగుతుందని అన్నారు. ఇది ఇకపై నిరంతరం జరిగే ప్రక్రియగా పేర్కొన్నారు. ప్రభుత్వం చివరి అవకాశంగా ఈ సంవత్సరం ఆగష్టు 31తో పూర్తి అయిన భవంతులకు డీవియేషన్స్ ఉంటే క్రమబద్దీకరించుకోవడానికి బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్‌ను కేబినేట్‌లో ఆమోదం పొందడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా అనుమతులు లేకుండా లేదా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు మరియు అనధికార నిర్మాణాలకు అపరాధ రుసుము చెల్లించి క్రబద్ధీకరించుకోవచ్చని అన్నారు. ఈ సంవత్సరం ఆగష్టు 31 తరువాత నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ సిటీ ప్లానర్ కృష్ణారావు తీవ్రంగా హెచ్చరించారు.

# రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**మొదటిపేజి తరువాయి**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తుఫాను మరుసటిరోజే ఓడల రేవు వచ్చి జిల్లాలో పర్యటించి రైతుల కష్టాలు తెలుసుకున్నారన్నారు. అన్నదాతల ఇబ్బందులను గమనించి గతంలో ఉన్న ఇన్పుట్ సబ్సిడీలను వరికి రూ.17వేల నుంచి రూ.25వేలకు, అరటికి రూ.34వేల వరకూ పెంచారన్నారు. నియోజకవర్గంలో 13వేల మందికి 25 కేజీల బియ్యం 5 రకాల నిత్యావసర వస్తువులు అందివ్వడం జరిగిందని తెలిపారు. 29 వేల మందికి అగ్నికుల క్షత్రియులకు 50 కేజీల బియ్యం 5 రకాల నిత్యావసర వస్తువులు అందివ్వడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా రైతులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. రైతులు ఎవరూ అపోహలు పెట్టుకోవద్దని తెలిపారు. సాధారణ రకాలు పండించడం జరుగుతుందన్నారు. 100 కేజీలకు రూ.2,369లు, 75 కేజీల బస్తాకు రూ.1,777లు చొప్పున ఎమ్టీయూ 7029, ఎంటీయూ 1318 రకాలు ఎకరాకు రూ.35బస్తాలు కొనుగోలుకు అవకాశం ఉందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల వద్ద నుంచి ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకోసం రూ.5వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సమీకరించడం జరిగిందన్నారు. కొనుగోలు జరిగిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమవుతుందన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ గురించి దుష్ప్రచారాలను నమ్మ వద్దన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేసే వరకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అలాగే కట్టుంగలో స్థానిక సమస్యల గురించి నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని, ఇంటి స్థలాలు, రజక కమ్యూనిటీ హాలు, సిమెంట్ రోడ్డు తదితర అంశాలను త్వరలో పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు, మాజీ ఎంపీపీ పిఎస్ రాజు, నీటి సంఘం అధ్యక్షులు జుజవరపు హరిబాబు, దొడ్డపనేని త్రినాధ రావు, తహసీల్దార్ టి.ఆర్.రాజేశ్వరరావు, ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్.వెంకట్ రామన్, అగ్రికల్చర్ ఏడి ఎమ్.వి.రామరావు, ఏవో శ్రీ భార్గవ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 13న మెగా లోక్ అదాలత్




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 13 న జరిగే మెగా లోక్ అదాలత్‌ను న్యాయవాదులు, సంబంధిత కక్షిదారులు వినియోగించు కోవాలని పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి ఎం. శ్రీహరి కోరారు. మంగళవారం కోర్టు ప్రాంగణంలో బార్ రూమ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీల అడ్వకేట్స్ లతో చర్చించారు. రాజీ పడే కేసులు సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి విజయరామేశ్వరి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వెంకట అపర్ణ, జిల్లా కోర్ట్ ఏపిపి బత్తిన లక్ష్మణ దొర, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. రాజారావు, బార్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యానికి మించి ధాన్యం కొనుగోళ్ళకు కార్యాచరణ చేపట్టాలి





**– అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రైతుల ఖరీఫ్ ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ నిర్ధేశిత 3 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యాన్ని మించి కొనుగోళ్లు జరిపేందుకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా.పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు.

మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో కాకినాడ జిల్లా సమీక్షా కమిటీ 5వ సమావేశం జిల్లా ఇన్చార్జి మంత్రి డా.పొంగూరు నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎంఎల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ,వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ పాల్గొని జిల్లా అభివృద్ధి, సమస్యల పరిష్కారం అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో తొలుత జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి గత జూలై నెలలో జరిగిన కమీటీ 4వ సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను మంత్రి, సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన అమలులో ఇప్పటివరకూ 12.428 మెగావాట్ల సామర్ధ్యం కలిగిన 2200 రూఫ్ టాప్ యూనిట్ల ఏర్పాటు ద్వారా ఈపిడిసిఎల్ పరిధిలోని జిల్లాల్లో కాకినాడ జిల్లా అగ్రస్ధానంలో కొనసాగుతున్నందుకు మంత్రి నారాయణ అధికారులను అభినందించారు. రూఫ్ టాప్ యూనిట్లలో నాణ్యమైన సోలార్ పానెళ్లు ఏర్పాటు చేసేలా చూడాలని ఆయన సూచించారు.అలాగే జిల్లాలోని మొత్తం 72 ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాల కంప్యూటీకరణ పూర్తిచేయడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేసారు. సముద్రంలోకి వృధాగా పోతున్న 2 టియంసిల ఏలేరు జలాలను గరిష్ట స్ధాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు ఎమ్మెల్యేలు చేసిన సూచనల కనుగుణంగా ఇరిగేషన్ పనులు చేపట్టేందుకు 18 కోట్లు, అలాగే రానున్న గోదావరి పుష్కరాల నేపధ్యంలో జిల్లాలోని గోదావరి కాలువలపై ఉన్న 11 స్నాన ఘట్టాల అభివృద్ధికి 55 లక్షలు నిధులు వచ్చాయని, పనులు త్వరలో చేపట్ట నున్నామని కలెక్టర్ తెలిపారు.అలాగే ఉప్పాడ, కోనపాపపేటల వద్ద సముద్రతీర కోత నివారణకు రాతి రక్షణ గోడ నిర్మాణాన్ని 16 కోట్ల నిధులతో చేపట్టేలా మారిటైం బోర్డుకు ప్రతిపాదించామని ఆయన తెలిపారు.అజెండా సమీక్షలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు కాకినాడ జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లను సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మంత్రికి వివరించారు. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 2.24 లక్షల ఎకరాలలో రైతులు సాగు చేపట్టగా 5.92 లక్షల దిగుబడి అంచనా వేయడం జరిగిందని, ఇందులో స్ధానిక వినియోగం పోనూ సుమారు 5 లక్షల టన్నులు మార్కెట్ కు రానుందని డియం తెలిపారు. కేంద్ర కార్యాలయం జిల్లాకు 3 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం నిర్ధేశించిందని, ఈ లక్ష్య సాధనకు జిల్లాలోని 20 మండలాల్లో 269 ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలను నిర్వహిస్తున్నామని, గండేపల్లి, కరప మండలాల్లో కొనుగోళ్లు ప్రారంభం కాగా, ఇప్పటి వరకూ 56 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిపామని తెలియజేశారు. ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన గోను సంచెలు, కూలీలు, వాహనాలు, పిపిసి కిట్లు తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని, రైతులకు మద్దతు ధర కల్పిస్తూ నిర్ధేశించిన లక్ష్యాన్ని మించి కొనుగోళ్లు జరపాలని ఇన్చార్జి మంత్రి అధికారులను కోరారు. అలాగే మున్సిపాలిటీలలో లెగసీ చెత్త తొలగింపు ప్రగతిని మంత్రి కమీషనర్లతో సమీక్షించారు. ఇప్పటివరకూ సామర్లకోట, పెద్దాపురం, గొల్లప్రోలు, పిఠాపురం, తుని పట్టనాల్లో నూరు శాతం చెత్త తరలింపు పూర్తి చేసారన్నారు. కాకినాడ నగరంలో 74 శాతం, ఏలేశ్వరంలో 2.57 శాతం తరలింపు పూర్తయిందని, డిశంబరు మాసాంతాని నూరు శాతం సాధించాలని ఆదేశించారు. హౌసింగ్ సమీక్షలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో బుధవారం లబ్దిదారుల సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ వాతావరణంలో నిర్వహించాలని కోరారు. లబ్దిదారుల జియోటాగింగ్‌లో ఎదురౌతున్న సమస్యలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో చర్చిస్తామన్నారు.

అనంతరం వివిధ అంశాలపై జరిగిన చర్చలో పుష్కర ఘాట్‌ల అభివృద్ధితోబాటు పుష్కరాల సమయంలో జిల్లాలో పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున తరలి వచ్చే ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద కూడా భక్తుల కొరకు సౌకర్యాలు అభివృద్ధి చేయాలని, జల్ జీవన్ మిషన్ క్రింద నిర్వహించిన పనులపై రాండంమ్ చెక్ నిర్వహించాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు. అసంపూర్తిగా మిగిలిపోయిన స్మార్ట్ సిటీ పనులను పూర్తి చేయించాలని, సాగరమాల పధకం క్రింద చేపట్టిన రోడ్డు పనులు వేగవంతం చేయాలని, కాకినాడ నగరంలో 6 సమీప గ్రామాల సత్వర విలీనానికి చర్యలు చేపట్టాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు కోరారు. శిధిలమైన ఏలేశ్వరం–జడ్డంగి అన్నవరం రోడ్డు, రాజుపాలెం–రామవరం రోడ్డు లకు కనీసం రిపేర్లు అయినా నిర్వహించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, మాజీ జడ్పి చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ కోరారు. అప్పుల భారంతో శుష్కించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకును తిరిగి ఆర్ధికంగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్లు షేర్ కాపిటల్ అసిస్టెన్స్ ఇవ్వాలని డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మంత్రిని కోరారు.

# అగ్ని బాధిత కుటుంబాలకు జమాల్ ఖాన్ ఆర్ధిక సహాయం




**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నల్లకుంట గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై కాలి బుగ్గి అయిన రెండు గిరిజన కుటుంబాల నివాసాలు నిలువ నీడ లేకుండా పోయాయి. సోమవారం అర్ధరాత్రి ఎటపాక మండలం నల్లకుంట గ్రామంలో ప్రమాదవశాత్తు తెల్లం సత్తిరాజు.తెల్లం శ్రీను అనబడే ఇద్దరు గిరిజ నుల ఇల్లు అగ్నిప్రమాదానికి గురై కాలి బూడిదైనాయి.ఈ హఠాత్పరిణామానికి కుటుంబ సభ్యులు తేరుకునే లోగానే కళ్ళ ముందే సర్వం బూడిదపాలైంది.కట్టుబట్టలతో రోడ్డుపై పడిన రెండు కుటుంబాల పరిస్థితిని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ దృష్టికి గ్రామస్థులు తీసుకురాగా మంగళవారం ఆయన స్వయంగా నల్లకుంట గ్రామాన్ని సందర్శించి రెండు కుటుంబాలను ఓదార్చినారు. ఏమి అధైర్య పడవద్దు అని మీకు అండగా నేను ఉన్నానని ఇంటి నిర్మాణానికి కావలసిన ఇంటి నిర్మాణానికి కావలసిన ఇనుప పైపులు సిమెంటు రేకులను త్వరలో అందజేస్తానని తెలిపినారు. అనంతరం దుస్తులు కొనేందుకుగాను బాధిత కుటుంబానికి 5000 రూపాయలను ఆయన ట్రస్ట్ ద్వారా అందజేసినారు. నీడనిచ్చి ఆర్థికంగా తోడైన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ సహాయానికి గ్రామ పెద్దలు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాల్మన్ రాజు, వినోద్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు ఢీకొని బాలిక మృతి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెలిచేరు గ్రామంలో మంగళవారం స్కూల్ వ్యాన్ ఢీకొని నాగిరెడ్డి హరిణి వరలక్ష్మి అనే బాలిక మృతి చెందింది. ఎస్ఐ ఎస్.రాము కథనం ప్రకారం వెలిచేరు గ్రామానికి చెందిన నాగిరెడ్డి హరిణి వరలక్ష్మి ప్రైవేట్ స్కూల్లో విద్యాభ్యాసం చేస్తున్న సోదరుడు పవన్‌ని బస్సు ఎక్కించేందుకు తల్లితోపాటు హరిని వరలక్ష్మి తోడుగా వెళ్ళింది. ఆ సమయంలో బాలిక పరిగెత్తుకుని వెళుతూ ప్రమాదవశాత్తు స్కూల్ బస్సు వెనుక చక్రాల కింద పడటంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

# కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పారిశ్రామికాభివృద్దికి ఎంతో కృషి

**– ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కృషి చేయడం జరుగుతుందని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పేర్కొన్నారు. మంగళవారం స్ధానిక పెద్దాపురం బైపస్ రోడ్డు పక్కన ఎంఎస్ఎంఇ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే చినరాజప్ప డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ ఈ పార్క్‌కు 29.87 ఎకరాలు కేటాయించడం జరిగిందని, ఫేజ్–2లో 175 ప్లాట్లుగా విభజించి, పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, కూటమి నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఊబలంక ఎస్.వి.జి. స్కూల్ విద్యార్ధి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజయవాడ లో జరిగిన అండర్ 17 విభాగం రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో మండల పరిధిలోని ఊబలంక ఎస్.వి.జి. స్కూలుకి చెందిన కొప్పిశెట్టి శశాంక్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా స్కూలు డైరెక్టర్ రామకృష్ణ, కరస్పాండెంట్ వి.జగపతి రాజు, ప్రిన్సిపాల్ కిషోర్, పిఈటి ప్రసాద్ మరియు ఏంఈఓ బి.ప్రసాద్ రాజు, స్కూలు సిబ్బంది అభినందించారు. వీరు మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి నెట:బాల్ పోటీలలో పాల్గొంటారని పీఈటీ ప్రసాద్ తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ముక్కామల శివాలయంలో ఘనంగా లక్షపత్రి పూజ



**పెరవలి, మేజర్ న్యూస్ :** ముక్కామల గ్రామంలో వేంచేసి యున్న శ్రీ ఉమా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం బ్రాహ్మణ సంఘం శ్రీ శివ గాయత్రి సేవా సమాఖ్య ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం, లక్ష పత్రి పూజ, అమ్మ వారికి కుంకుమ పూజ నిర్వహించారు."వైద్య విద్వాన్" డా.పీసపాటి రుక్మిణీనాధ శాస్త్రి నాయకత్వంలో స్థానిక బ్రాహ్మణ సంఘ పెద్దలు, సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక బ్రాహ్మణ కుటుంబీకులతో పాటు, దేశ విదేశాలలో నివసిస్తున్న ఈ గ్రామానికి చెందిన బ్రాహ్మణ కుటుంబీకులు, అదేవిధంగా ఈ గ్రామంతో అనుబంధం ఉన్న బ్రాహ్మణ కుటుంబీకులు పాల్గొన్నారు.తొలుత నూతనంగా నిర్మించిన బ్రాహ్మణ సంఘ భవనంలో డా.పీసపాటి రుక్మిణీనాధ శాస్త్రి, శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట రామ ప్రసాద్, శ్రీమతి వరలక్ష్మి దంపతులు వారిని దుశ్శాలువా, ఫలములతో సత్కరించారు. బ్రాహ్మణ సంఘ సభ్యుల పరిచయ కార్యక్రమం అనంతరం సామూహికంగా అందరూ బయలుదేరి శ్రీ ఉమా పార్వతీ సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయం చేరుకున్నారు.శివాలయంలో స్వామి వారికి జరిగిన రుద్రాభిషేకం, లక్షపత్రి పూజ ఇరగవరం గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ పీసపాటి పాల శంకర వర ప్రసాద్ యజ్యి, వారి కుమారులు బ్రహ్మశ్రీ వెంకప్ప సోమయాజులు (బుజ్జి), బ్రహ్మశ్రీ వేమూరి రవి శర్మ ఆధ్వర్య ంలో నిర్వహించారు. శివాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆలయ అర్చకులు పూజ్యం సోమేశ్వర ఫణి కుమార్ సహకరించారు. సాయంత్రం శివాలయంలో జరిగిన సభలో బ్రాహ్మణ సంఘం తరపున ఇరగవరం గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రి, శ్రీమతి వేంకట రత్న భార్గవి దంపతులను, ముక్కామల గ్రామంలో అమ్మవారి పీఠం స్థాపించి సుప్రసిద్ధులైన శ్రీధర స్వామీజీని డా.పీసపాటి రుక్మిణీనాధ శాస్త్రి, శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు నూతన వస్త్రాలు, పూలమాలలతో సత్కరించారు. గ్రామానికి చెందిన, ప్రస్తుతం విశాఖ వాస్తవ్యులైన రిటైర్డ్ గణితశాస్త్ర ప్రొఫెసర్ కంభంపాటి పట్టాభి రామ శాస్త్రి ని డా.వెంకటేశ్వర్లు, పీసపాటి నూతన వస్త్రాలు, పూల మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నలుగురు పేద బ్రాహ్మణ విద్యార్థులకు, వారి చదువు నిమిత్త, బ్రాహ్మణ సంఘం, డా.వెంకటేశ్వర్లు, పీసపాటి వారు సంయుక్తంగా ఆర్థిక సహాయం అందజేశారు. సన్మాన కార్యక్రమాలకు రిటైర్డ్ తెలుగు పండితులు తంగిరాల పాల గోపాలకృష్ణ మూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. బ్రాహ్మణ కుటుంబీకులు స్వామివారి దర్శనం, మంత్ర పుష్పం, నీరాజనం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం స్థానిక కేశవ స్వామి ఆలయంలో కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు పెరవలి ధనుంజయాచార్యులు నిర్వహించారు. బ్రాహ్మణ కుటుంబీకులు స్వామివారి దర్శనం, మంత్ర పుష్పం, నీరాజనం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం నూతనంగా నిర్మితమైన బ్రాహ్మణ సంఘ భవనంలో కార్తీక వనసమారాధన జరిగింది.

శ్రీ ఉమా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి వారి రుద్రాభిషేకం, లక్షపత్రి పూజ, అమ్మవారి కుంకుమార్చన అనంతరం కార్తీక వన సమారాధన కార్యక్రమాల నిర్వహణలో బ్రాహ్మణ సంఘ పెద్దలు డా.పీసపాటి రుక్మిణీనాధ శాస్త్రి కి వారి సోదరులు డా.వెంకటేశ్వర్లు, పీసపాటి, పీసపాటి సూర్యనారాయణ, పెద్ద కుమార్తె శ్రీమతి పమ్మి భారతీ లక్ష్మి, భాగవతుల కామేశ్వర రావు సోదరులు, డా. భాగవతుల హనుమత్ శాస్త్రి, పీసపాటి వెంకట పాల భాస్కర పెద సుబ్రహ్మణ్యం, చిన సుబ్రహ్మణ్యం, వారి కుమారులు వెంకట రసజ్ఞ, వెంకట భావజ్ఞ, తుట్టగుంట కామేశ్వర శర్మ, తుట్టగుంట అచ్యుత రామయ్య, తుట్టగుంట లక్ష్మీనారాయణ, కోడూరి లక్ష్మీ నారాయణ, కవికొండల చిన పరబ్రహ్మ మూర్తి, బులుసు వెంకట రమణ మూర్తి, బాదంపూడి వెంకటేశ్వరరావు (వంశీ), తంగిరాల రామ సోమయాజులు, తంగిరాల వెంకప్ప సోమయాజులు, వాడపల్లి విశ్వేశ్వరరావు సోదరులు, కొంపెల్ల రవి ప్రసాద్ సోదరులు, పీసపాటి సూర్యనారాయణ (పి.పి.), పప్పు వేణుగోపాల శర్మ, బ్రాహ్మణ సంఘ సభ్యులు సహకరించారు.

# చిన్న పరిశ్రమలు ఏర్పాటుతో గిరిజనులకు ఉపాధి





**– ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. గంగవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) డెవలప్మెంట్ కార్యక్రమంలో పీవో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా కనిగిరి నుండి గంగవరం మండలం ఏటిపల్లి గ్రామంలో మినీ పరిశ్రమల పార్కు శిలాఫలకం ఆవిష్కరణ వర్చువల్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా గంగవరం మండలం ఏటిపల్లి గ్రామంలో మినీ పరిశ్రమల పార్కు శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, గంగవరం మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు అచ్యుత బేబీ రాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా గంగవరం మండలం ఏటిపల్లి గ్రామంలో మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ ద్వారా మినీ పరిశ్రమలు ఏర్పాటు చేయడం కోసం సుమారు 20 ఎకరాల భూమి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏటిపల్లి గ్రామంలో మినీ పరిశ్రమలు ఏర్పాటు అయిన తర్వాత చాలామంది గిరిజన యువతీ యువకులకు ఉపాధి కల్పించవచ్చని ఆయన అన్నారు. పరిశ్రమలు ఏర్పాటైన తర్వాత ఈ ప్రాంత యువతీ యువకులకు ముందుగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. మినీ పరిశ్రమలు ఏర్పాటు కొరకు గిరిజన యువతీ యువకులకు లీజు, అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేయవచ్చని ఆయన అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చేయుటకు తహసిల్దార్లు, ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ గంగవరం మండలం ఏటిపల్లి గ్రామంలో మినీ పరిశ్రమల పార్క్ రావడం సంతోషకరమైన విషయమన్నారు. గంగవరం మండలంలో కొన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి పరచి ఈ ప్రాంత గిరిజన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, అదేవిధంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే తమ మండలంలో తారు రోడ్లు వేయాలని కోరారు. అదేవిధంగా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ఏర్పాటు చేయాలన్నారు. జడ్పిటిసి సభ్యురాలు అచ్యుత బేబీ రాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు సద్వినియోగపరుచుకుని అభివృద్ధి చెందాలని కోరారు. గిరిజన యువతీ యువకులకు మినీ పరిశ్రమల వలన ఉపాధి అవకాశాలు ఉంటాయని, మినీ పరిశ్రమల పార్కు ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని ఆమె అన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అదేవిధంగా మినీ పరిశ్రమల పార్కుల్లో ఏ పరిశ్రమలు ఏర్పాటు చేయాలో ముందుగా నిర్ణయం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డి.ఎన్.వి. రమణ, వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచులు సోడి మల్లికార్జున రావు దొర, కలుం అక్కమ్మ, సారపు కామరాజు, యంపిటిసి పండా ఆదినారాయణ, తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ స్వామి, ఎంపీడీవో లక్ష్మణ్, ఈవోపీఆర్డి నర్సింగరావు, ఉపాధి హామీ పథకం ఏపీవో ప్రకాష్, సిడిపిఓ సుచరిత, అనంతలక్ష్మి, స్థానిక నాయకులు పల్లాల వెంకటరెడ్డి, కొత్తపల్లి చిన్న నీలమ్మ, వీఆర్వోలు, మహిళ సంఘాలు, ఆశా వర్కర్లు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో రెండోరోజు కొనసాగిన ఇన్ఫోసిస్ కంపెనీ ఆఫ్ క్యాంపస్ ఇంటర్వ్యూలు



**గండేపల్లి,మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ వారి సౌజన్యంతో ఆదిత్య యూనివర్సిటీలో ప్రముఖ మల్టీ నేషనల్ సంస్థ ఇన్ఫోసిస్ కంపెనీ వారు నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ ఆన్లైన్ పరీక్షలకు రెండవ రోజున తూర్పు(6), పశ్చిమ గోదావరి(1) మరియు విశాఖ పట్నం జిల్లా(2)లో గల మొత్తం 09 ఇంజనీరింగ్ కళాశాల నుంచి 2213 మంది విద్యార్థులు హాజరైనట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఉదయం 8-30 నుండి 11-00 వరకు ఒక సెషన్ 11-30 నుండి 2-00 వరకు రెండవ సెషన్లలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ప్రతినిధి డా. డి. శ్రీనివాస్,ఇన్ఫోసిస్ కంపెనీ హెచ్. ఆర్. మోహిత్,ఆదిత్యప్లేస్మెంట్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆదిత్యాయాజమాన్యం అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చింది.

## ఆర్ఆర్ బిహెచ్ఆర్ కళాశాలలో మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** భారతరత్న, స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి కార్యక్రమాన్ని పిఠాపురం ఆర్ఆర్బి హెచ్ఆర్ కళాశాల నందు ప్రిన్సిపల్ వి కేశవరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ వి కేశవరావు మాట్లాడుతూ గొప్ప తత్వ వేత్తగా, దార్శనికునిగా, విద్యావేత్తగా, రాజనీతిజ్ఞుడిగా పత్రికా రంగంలో ఆజాద్ తనదైన ముద్ర వేశారని, క్విట్ ఇండియా వంటి గొప్ప ఉద్యమాలలో గాంధీకి వెన్నంటి నిలచి గొప్ప దేశభక్తుడిగా తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించిన మహనీయుడన్నారు. ఇలాంటివారిని యువత ఆదర్శంగా తీసుకొని మంచి పౌరులుగా దేశానికి సేవ చేసి దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డి వి కాశీ విశ్వనాథం, శోభన్ బాబు, కళాశాల ఏజీఎంసి హుస్సేన్ మొయుద్దీన్, కళాశాల లెక్చరర్స్ శారద, రామకృష్ణ, నాగేశ్వరరావు రెడ్డి, ఈ జె డానియల్, చిన్నబ్బాయి, శ్రీనివాస్,కళాశాల ఆఫీస్ ఇంచార్జ్ పల్లా సురేష్ కుమార్, లింగోలు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సామర్లకోట పట్టణ అధ్యక్షుడిగా బడుగు శ్రీకాంత్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణ టీడీపీ అధ్యక్షుడుగా బడుగు శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం సామర్లకోట సూర్య ఫంక్షన్ హాల్లో టిడిపి పట్టణ కమిటీ, మండల కమిటీలు, వార్డు, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప హాజరయ్యారు. పార్టీకి అంకితభావంతో పనిచేయాలని అన్నారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు కంటే జగదీష్ మోహన్ అందుగుల జార్జి చక్రవర్తి యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, రాజా సూరిబాబు రాజు, మార్కెటింగ్ చైర్మన్ అందుగుల మణి కుమారి చక్రవర్తి, నిమ్మకాయల రంగనాగ్, నిమ్మకాయల కిరణ్, కొండపల్లి శ్రీను, పాలకుర్తి శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టానికి పరిహారం అందేలా చర్యలు

**– క్షేత్ర స్థాయిలో పరిస్థితిని సమీక్షించిన కేంద్ర బృందం**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** పంట నష్టానికి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర బృందం తెలిపిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు.మొంథా ప్రభావంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాలో జరిగిన వ్యవసాయ ఉద్యాన పంటలు దెబ్బతిన్న రోడ్లు,విద్యుత్ వ్యవస్థల నష్టాలపై రూపొందించిన నివేదికలు ఛాయాచిత్ర ప్రదర్శన ద్వారా వివరిచడంతో పాటు క్షేత్ర స్థాయిలో పరిస్థితిని కేంద్ర పంట నష్ట అంచనాల బృందానికి సమగ్రంగా వివరించి నష్టాల నివేదికలు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు.మంగళవారం కొత్తపేటలో అరటి ఉద్యాన సాగు క్షేత్రాలలో కేంద్ర బృందం విస్తృతంగా పర్యటించి పంట నష్టాల పరిస్థితిని సమీక్షించారు.ప్రత్యక్షంగా తుఫాన్ ప్రభావిత ప్రాంత నష్టాలు వ్యాప్తిని బృందం స్వయంగా పరిశీలించి నివేదిక ఆధారంగా నష్టపరిహారం సహాయ ప్యాకేజీ నిర్ణయిస్తారని తెలిపారు.మొంథా తుపాన్ ప్రభావంతో తీర ప్రాంతమైన కోనసీమ జిల్లాకు తీవ్ర నష్టాన్ని కలిగించిందన్నారు.కేంద్ర బృందానికి జిల్లా వ్యాప్తంగా 22 మండలాలలో జరిగిన నష్టాలను జిల్లా కలెక్టర్,పలు శాఖల అధికారులు బృంద సభ్యులకు సమగ్రంగా వివరించారు.తుఫాన్ నష్టా న్నిఅంచనా వేయడానికి కేంద్ర హెూంశాఖ జాయింట్ సెక్రటరీ పౌసుమీబసు నేతృత్వంలోని సిడబ్ల్యుసి డైరెక్టర్ శ్రీనివాస్ బెర్రీ,కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తి.సింగ్,గ్రామీణాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనా,రాష్ట్ర పౌరసరఫరాల సంచాలకులు ఢిల్లీరావు తో కూడిన బృందం జిల్లాలో పర్యటించారు.తుఫాన్ కు ముందు తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యలు పునరావాస కేంద్రాలు,తాత్కాలిక సహాయం ఉపశమన చర్యలను జిల్లా కలెక్టర్ బృంద సభ్యులకు విశదీకరించారు.వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగిందని,పంట కోత దశలో తుఫాన్లు రావడం రైతాంగానికి తీరనినష్టంవాటిలిందన్నారు.ఆర్అండ్ బి,పంచాయతీ,ఆక్వా చెరువులు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఓహెచ్ఎస్ఆర్లు విద్యుత్తు స్తంభాలు వంటి మౌలికవసతులు దెబ్బతిన్నాయని వివరించారు.యుద్ధ ప్రాతిపదికన సహాయకచర్యలు చేపట్టినట్లు తెలిపారు.జిల్లాలో 1.60 లక్షల ఎకరాలలో వరి సాగు చేపట్టగా వీటిలో 70 వేల ఎకరాలలో తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టం వాటిలిందన్నారు.

అదేవిధంగా అరటి తోటలు 2500 ఎకరాలలో దెబ్బతిన్నాయని అదే విధంగా కూరగాయలు తీగజాతి పంటలు కూడా దెబ్బతిన్నాయని తెలిపారు.జియో కోఆర్డినేట్స్తో సహా బృంద సభ్యులకు పంట నష్టాలను వివరించామన్నారు. వ్యవసాయ ఉద్యాన ఆర్అండ్బి, పంచాయతీరాజ్,ఆర్డబ్ల్యుఎస్,జాతీయ రహదారులు తదితర శాఖలకు జరిగిన నష్టాలను ఆయా శాఖల అధికారులు బృంద సభ్యులకు నివేదికలు ఛాయాచిత్రాల ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.ప్రతి ఏడాది తీర ప్రాంతంలో తుఫాన్ చూపుతుందని అయినప్పటికి మొంథా తుఫాను తీవ్ర ప్రభావాన్ని చూపిందన్నారు.కేంద్ర బృందం పంట నష్టాలపై సానుకూలంగా స్పందించిందని సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు కేంద్ర బృందం మరొక్కసారి సమావేశమై నష్టాలపై సమీక్షించి తుది నివేదికను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు,ఉద్యాన అధికారి బి.వి.రమణ,ఆర్డీవో పిశ్రీకర్,ఆర్అండ్బి పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్లు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కాకినాడ,మేజర్న్యూస్ :** విద్యాదాత శ్రీ మల్లాడి సత్యలింగ నాయకర్ హైస్కూల్కి చెందన 1998-1999 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఈ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. తొలుతగా విద్యార్థులు విద్యాదాత మల్లాడికి అంజలి ఘటిస్తూ...జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ రంగాలలో ఉన్న విద్యార్థులు 26 ఏళ్ళ తరువాత ఈ కార్యక్రమానికి హాజరై భావోద్వేగానికి గురైయ్యారు. ఉపాధ్యాయుల పాదపూజతో ఈ కార్యక్రమం ముందుకు సాగింది. విద్యార్థులు తమకు విద్యను భోధించిన ఉపాధ్యాయులు ముష్టి ప్రకాశరావు, రవీంద్రనాథ్, తాతబ్బాయి, సుబ్బారావు, సంపత్ కుమార్, సూర్యకాంతం, ఉమాదేవి, బాలసుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరావు, అభిలాషలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మాట్లాడుతూ...నాటి గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో



ఉన్నామని తెలిపారు. ఈ సంధర్భంగా సుమారు 90 మంది విద్యార్థులు ఎన్నో సంవత్సరాల తరువాత కలుసుకుని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఒకరినోకరు ఆలింగనం చేసుకుంటూ.... పాత స్నేహితులను గుర్తుపడుతూ సరదాగా గడిపారు. ఈ కలయికకు కారణమైన తమ తోటి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతీ నెలా 9,10 తేదీల్లో గర్భిణీలకు వైద్య పరీక్షలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతీ నెలా 9 10 తేదీల్లో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలకు సంరక్షణ అందించడం జరుగుతుందని డాక్టర్ సతీష్ పేర్కొన్నారు. అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఈ కార్యక్రమం ప్రతీనెలా 9,10వ తేదీల్లో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. గర్భిణి స్త్రీలు అందరికీ ఉచిత వైద్య సేవలు ప్రభుత్వ వైద్యశాలల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే ప్రభుత్వం ద్వారా ఆరోగ్య సంరక్షణ, వైద్య సౌకర్యాలు, ఉచిత ప్రసవానికి ముందు సంరక్షణ అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, ప్రధానమంత్రి జూలై 31 2016న జరిగిన మన్ కీ బాత్ ఎపిసోడ్లో భాగంగా ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ను దేశానికి పరిచయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కౌన్సిలర్ నారే వాసు మాట్లాడుతూ గర్భం దాల్చిన రెండవ, మూడవ త్రైమాసికంలో గర్భిణీలకు ఆరోగ్య కేంద్రాలలో (పీ.ఎం.ఎస్.ఎం.ఏ) కనీస సంరక్షణ ఇస్తుందన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకుంటే, గర్భిణీ సమయంలో అధిక రక్తం పోకుండా ఉంటుందన్నారు. గర్భిణీలు ఏ ఆహారం తీసుకుంటే రక్తం అధికంగా ఉంటుందో హాస్పిటల్ కౌన్సిలర్ వాసు వివరించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రసన్న దేవి మాట్లాడుతూ ప్రసవానంతర కాలంలో సంరక్షణ అందించి తీవ్రమైన రక్తహీనత, గర్భధారణ వల్ల కలిగే రక్తపోటు వంటి అధిక ప్రమాదాలను సకాలంలో గుర్తించి మంచి వైద్యం అందించి, మరణాలు తగ్గించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాలు నుండి వచ్చిన 72 మంది గర్భిణీలకు రక్తహీనతను గుర్తించి, వారికి పరీక్షలు చేసి అవసరమైనవారికి కౌన్సిలింగ్ ఇప్పించడం జరిగిందని డాక్టర్ ప్రసన్న దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్ నాగమణి, సిబ్బంది సునీత, ఊహ, దేవుడు, విజయ పాల్గొన్నారు.

## నిరుపేద వర్గాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**– కూటమి అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ అందుతున్న రిలీఫ్ ఫండ్**

**– కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** కూటమి అధికారంలోకి వచ్చాక అర్హులైన వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని, దీనితో నిరుపేద, మధ్యతరగతి వర్గాలకు అండ లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు సహాయనిధి తోడ్పాటు అందిస్తుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్హులందరికీ పారదర్శకంగా చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 13 మందికి రూ.5,26,868లు, రావులపాలెం మండలానికి చెందిన 7గురికి రూ.2,61,363లు, కొత్తపేట మండలానికి చెందిన 9మందికి రూ.5,16,619లు, ఆలమూరు మండలానికి చెందిన 8మందికి రూ.4,53,154లు మొత్తం 37 మందికి (34 రీయింబర్స్మెంట్, 3 ఎల్ఓసీలు) రూ.17,58,004ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, ఈదాల సత్తిబాబు, కొప్పిశెట్టి ప్రసాద్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 15న రామచంద్రపురంలో ఉద్యోగ మేళా

**– జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్డిసి), జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడాఆఫ్,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 15న రామచంద్రపురం ఉపాధి భవన్లో ఉద్యోగమేళా నిర్వహించనున్నారు. ఉద్యోగ మేళా వివరాల వాల్ పోస్టర్ను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మంగళవారం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు.నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వాసంశెట్టి సత్యం తెలిపారు. ఇంటర్వ్యూలకు పదో తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, ఫార్మసీ అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 10 కంపెనీల ప్రతినిధులు హాజరవుతారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 99484 04165, 99888 53335 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## రమేష్ రాజు భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ రమేష్ రాజు అకాలమరణం తీరని లోటని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెదిరేశ్వరం గ్రామంలో ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రమేష్ రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల అధ్యక్షులు కోసం పూడి రామకృష్ణంరాజు, తాడిపూడి బాబు, సయ్యపరాజు రామకృష్ణంరాజు, కొప్పిశెట్టి ప్రసాద్, ముత్యాల బాబ్జి, సాధనాల శ్రీనివాస్, ధర్నాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య మహిళా కళాశాల ప్రత్యేక సేవా శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల (ఎ), కాకినాడ, జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో పసనపాడు గ్రామం, సామర్ల కోట మండలంలో 08-11-2025 నుండి 14-11-2025 వరకు ప్రత్యేక సేవా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పసనపాడు గ్రామ సర్పంచ్ చీకట్ల వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుమర్తి రోడ్‌నందు వున్న శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ది.11-11-2025 వ తేది ఉదయం ఉచితంగా కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. పద్మశ్రీ డా॥ సంకురాత్రి చంద్రశేఖర్ సేవానుగుణంగా ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమయిన వారికి ఉచితంగా ఆపరేషన్స్ నిర్వహించి చేయుత అందించుటకు తోడ్పడ్డారు అని సర్పంచ్ చీకట్ల వెంకటేష్ తెలిపారు. దాదాపుగా 100 మంది వరకు పసనపాడు గ్రామ ప్రజలు వైద్య శిబిరంలో లబ్ధిపొందారు అని కళాశాల ప్రిన్సిపాల్ కరుణ తెలిపారు. ఇదే రోజు మధ్యాహ్నం పరిసరాల పరిశుభ్రత అవగాహన ర్యాలి చేపట్టినట్టు తెలిపారు.ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా॥ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా॥ నల్లమిల్లి సుగుణా రెడ్డి ప్రత్యేక సేవా శిబిరం ద్వారా పసనపాడు గ్రామ ప్రజలకు అవగాహన, వైద్య సదుపాయం, ఉపాధి పథకాలు తదితర కార్యక్రమాల ద్వారా సేవాలందిం స్తున్న ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వాలంటీర్లను జాతీయ సేవా పథక కార్యనిర్వహణాధికారి పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతిని అభినందించారు. ప్రత్యేక సేవా శిబిరానికి అన్ని విధాల సహకారం అందిస్తున్నా సర్పంచ్ చీకట్ల వెంకటేష్ తదితర నాయకులకు కృతాజ్ఞతలు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, పంచాయితీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ యన్.మునలయ్య, కూటమి నాయకులు జి.రాఘవ, పి.లక్ష్మణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన ఎటపాక ఎస్సై అప్పలరాజు



ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో గల నల్లకుంట గ్రామంలో సోమవారం రాత్రి విద్యుత్‌ఘాతంతో రెండు పూరిళ్ళు దగ్ధం అయ్యాయి. దాంతో ఆ రెండు కుంటుంబాలు రోడ్డున పడ్డాయి. విషయం తెలుసుకున్న ఎటపాక ఎస్సై అప్పలరాజు సంఘటన స్థలానికి చేరుకొని, అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించి, తన వంతు సహాయంగా 5000 రూపాయల ఆర్థిక సహాయం, రెండు 25 కేజీల బియ్యం బస్తాలు, నిత్య అవసర సరుకులు అందించి మానవత్వం చాటుకున్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గతంలో చేసిన రీసర్వేలో భాగంగా ఏర్పడిన భూ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవర్ నిర్వహిస్తున్నట్లు మండల సర్వేయర్ పెద్దిరాజు అన్నారు. మంగళవారం మెర్లపాలెం గ్రామ సచివాలయంలో సర్పంచ్ మెర్ల శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన రెవిన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ భాను గ్రామ సభలో రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. సర్వేయర్ పెద్దిరాజు మాట్లాడుతూ రీసర్వేలో భాగంగా కొందరు రైతులు రికార్డులను సరిగా అందించక పోవడంతో సర్వే బృందాలు ఆ సర్వే నెంబర్‌లో గల మొత్తం భూమికి అందరు రైతులు పేరిట జాయింట్ పార్సెల్ నెంబర్ (ఎల్‌పిఎం) ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం నామమాత్రం ఫీజుతో జాయింట్ ఎల్‌పిఎం లను సబ్ డివిజన్ చేసుకునే అవకాశం కూటమి ప్రభుత్వం ఇస్తుందని దానిని రైతులు సద్వినియోగం చేసుకుని సొంత భూమికి ఎల్‌పిఎం పొందవచ్చు అని తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీ మెర్ల వీరబాబు, గ్రామ టిడిపి అధ్యక్షుడు మల్లవరపు నాగరాజు, గ్రామ రెవెన్యూ అధికారి వాసు, గ్రామ సర్వేయర్ హేమంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా ఘనంగా శెట్టిబలిజల వన సమారాధన



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రాజకీయ పార్టీలకు అతీతంగా కార్తీక వన సమారాధన ఆత్మీయ కలయిక రామచంద్రపురంలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు, వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో వన సమారాధన అధ్యంతం కనుల పండుగలా జరిగింది. ఈ వన సమారాధనకు పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ ఛైర్మన్ పాలిక శ్రీను, మేడిశెట్టి శేషారావు, సత్య స్కాన్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ, ప్రముఖ వైద్యులు యనమదల మురళీకృష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భ ంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఇతర కులాలను గౌరవిస్తూనే.. శెట్టిబలిజ జాతి కోసం సంఘీయులంతా ఏకతాటిపై నిలిచి ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఏడాదికి ఒకసారి కార్తీక వన సమారాధన ద్వారా సంఘీయులు అంతా ఒకచోట కలుసుకొని కష్ట సుఖాలను పాలు పంచుకోవడం, ఆర్థిక, సామాజిక, రాజకీయంగా ఎదిగేందుకు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట వెంకట సతీష్, డాక్టర్ పెంకే ఆనంద భాస్కర్ లు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దంగేటి గౌరీ శంకర్, నున్నబోయిన దుర్గాప్రసాద్, దంగేటి వీరభద్రరావు, నరాల శేఖర్ పలువురు కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున శెట్టిబలిజ సంగీయులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా అసిస్టెంట్ కమిషనర్





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండలం పరిధిలోనిపదో తరగతి పరీక్ష కేంద్రాలను మంగళవారం జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆర్.శశికుమార్ పరిశీలించారు. రంపచోడవరంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లెనోరా హైస్కూల్, గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల, ముసురుమిల్లి గిరిజన సంక్షేమ బాలురు పాఠశాల, గురుకుల బాలికల పాఠశాల మొదలగు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ ప్రహరీ గోడ, బెంచీలు, లైట్లు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యాలతో బాటు అన్ని సదుపాయాలు క్షుణ్ణంగా అసిస్టెంట్ కమిషనర్ పరిశీలించి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిడి గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, పదో తరగతి సిలబస్ అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ విద్యా సంవత్సరంలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇప్పటి నుంచే పక్కా ప్రణాళిక సిద్ధం చేసి ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమీషనర్ (పరీక్షలు) ఆర్.శశికుమార్, యంఇఓలు లక్ష్మీ శ్రీనివాస్, నరసింహారావు, మారేడుమిల్లి ఎంఈఓ వి. ముత్యాల రావు, శారపు చిన్నిబాబు దొర, ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం.ఝాన్సీ రాణి, ఎం.బాలరాజు, ఎం.జగన్, బి.అన్నామణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి మంగళవారం రాజమండ్రి రూరల్ కొలమూరుకు చెందిన పిన్నమరెడ్డి, ఈశ్వర్ లక్ష్మీదేవి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,00,116 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

– ఎస్సై మౌనిక



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్‌పి జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు, డిఎస్‌పి డి.శ్రీహరిరాజు, సిఐ విజయ శంకర్‌ల సూచనల మేరకు ఎస్సై వి.మౌనిక విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. మంగళవారం పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక ప్రగతి స్కూల్ నందు విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఆమె కల్పించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయాలని, స్కూల్‌కు వెళ్లేటపుడు, వచ్చేటపుడు రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అలాగే వివిధ ట్రాప్‌లలో పడి బంగారు భవిష్యత్ పాడు చేసుకోవద్దని తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని, శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, క్రమశిక్షణతో మెలుగుతూ తోటి బాలికలతో సోదరీ భావంతో స్నేహితులుగా ఉండాలని, సైబర్ మోసాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు అభద్రత భావం లేకుండా చక్కగా చదువుకుని ఉన్నతస్థాయి చేరాలని, ఎటువంటి అభద్రత, రక్షణ సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, 100కు కాల్ చేయాలని, లేదా స్థానిక పోలిస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని ఎస్సై మౌనిక తెలిపారు.

# పారిశ్రామికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు





– రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీష దేవి

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికాభివృద్ధి దిశగా కూటమి సర్కార్ ముందుకు తీసుకువెళ్తుందని రంపచోడవరం శాసన సభ్యురాలు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. 30వ సీఐఐ – భాగస్వామ్య సమ్మిట్ 2025 సమావేశం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధ్యక్షతన పాడేరులో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం చూస్తుందన్నారు. తద్వారా నిరుద్యోగ సమస్య తగ్గి వేలాది మందికి జీవనోపాధి కలుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతీ నియోజకవర్గంలో ఒక పరిశ్రమ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. దానిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీనిలో భాగంగా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని గంగవరం మండలం ఏటిపల్లిలో రూ.13 కోట్లు వ్యయంతో ఒక నూతన ప్రాజెక్ట్ ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దీని ద్వారా రంపచోడవరం నియోజకవర్గంలో చాలామందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఇక్కడ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు ప్రాజెక్ట్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.పూజ, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరి గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోయిన మొబైల్స్ తిరిగి వాటి యజమానులకు అందజేత



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ప్రజల ఆస్తి రక్షణలో పోలీసులు నిబద్ధతతో వ్యవహరించాల్సిన సేవా ధర్మాన్ని మరోసారి నిలబెట్టుకున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో గత కొంతకాలంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను శ్రమించి ట్రేస్ చేసిన పోలీసులు వాటిని అసలైన యజమానులకు తిరిగి అందించారు.మంగళవారం స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఐ శేఖర్‌బాబు రూ.4 లక్షల 20 వేల విలువ గల 11 మొబైల్ ఫోన్లను వారి యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మొబైళ్లు దొరకడం ఊహించలేదని, పోలీసులు తనిఖీలు చేపట్టి తిరిగి అందజేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.సిఐ శేఖర్‌బాబు మాట్లాడుతూ ప్రజలు ఏ ప్రాంతంలో ఫోన్ పోయినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. మొబైల్ ట్రేసింగ్ పద్ధతుల ద్వారా ఫోన్లను కనుగొనడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఫోన్ దొరికిన తర్వాత తప్పుడు ఉపయోగాలు, ఆర్థిక మోసాలు జరుగుతున్నాయన్న విషయాన్ని గుర్తుచేసి, ఇలాంటి సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.అక్రమ కార్యకలాపాలు, చోరీల నియంత్రణలో ప్రజలు సహకరిస్తే మరింత సమర్థవంతంగా పనిచేయగలమని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గృహప్రవేశాలు సిద్ధమవుతున్న ఇల్లు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 12 బుధవారం రోజున మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశాలు జరగనున్నాయనీ, ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 8,773 మంది లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని గృహప్రవేశాలకి సిద్ధంగా ఉన్నట్లు జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి మంగళవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. జిల్లా స్థాయిలో అన్ని నియోజక వర్గాల పరిధిలో స్థానిక ప్రజా ప్రతినిధులు సమక్షంలో గృహ ప్రవేశ కార్యక్రమాలు వేడుకగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, స్థానిక శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నారనీ ఆమె తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. బుజ్జి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా రాయచోటి లో మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశాలు కార్యక్రమంలో పాల్గొనన్నట్లు తెలిపారు. గత 15 నెలలు గడిచిన కాలంలో తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా పీఎంఏవై – బీఎల్‌సీ పథకం కింద 7,200 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ పథకం కింద 1,573 ఇళ్లు, కలిపి మొత్తం 8,773 ఇళ్లు గృహప్రవేశాలకు సిద్ధమయ్యాయన్నారు.

అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా పీఎంఏవై– బీఎల్‌సీ / పీఎంఏవై గ్రామీణ పథకం కింద పూర్తి చేసిన గృహాలు

అనపర్తి పరిధిలో మొత్తం 776 ఇళ్లు : 631 ఇళ్లు పీఎంఏవై–బీఎల్‌సీ పథకం కింద 145 ఇళ్లు పీఎంఏవై గ్రామీణ పథకం కింద

–రాజమహేంద్రవరం గ్రామీణ మొత్తం 375 ఇళ్ళు, 339 పీఎంఏవై–బీఎల్‌సీ, 36 పీఎంఏవై గ్రామీణ పథకాల కింద

రాజానగరం మొత్తం 631 ఇళ్ళు 395 పీఎంఏవై– బీఎల్‌సీ, 236 పీఎంఏవై గ్రామీణ ఇళ్లు . రాజమహేంద్రవరం అర్బన్ మొత్తం 3,097 ఇళ్లు పీఎంఏవై–బీఎల్‌సీ పథకం కిందజగ్గంపేట నియోజకవర్గంలో గోకవరం మండలం 168 ఇళ్ళు 43 బీఎల్‌సీ, 125 గ్రామీణ పథకాల కింద .కొవ్వూరు మొత్తం 1,119 ఇళ్లు 973 బీఎల్‌సీ, 146 గ్రామీణ పథకాల కిందనిడదవోలు మొత్తం 847 ఇళ్లు 702 బీఎల్‌సీ, 145 గ్రామీణ పథకాల కింద గోపాలపురం మొత్తం 1,760 ఇళ్లు 1,020 బీఎల్‌సీ, 740 గ్రామీణ పథకాల కింద

## యర్రవరం గ్రామ పంచాయతీలో ఉపాధి యాక్షన్ ప్లాన్‌పై గ్రామ సభ..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2026 27 సంవత్సరానికి సంబంధించి ఫైనల్ యాక్షన్ ప్లాన్ పై సమావేశం ఏర్పాటు చేశారు. ఇప్పటికే గ్రామంలో వివిధ రకాల వ్యవసాయ వంట కాలవులు, పలు వ్యవసాయ క్షేత్రంలో పనులు గుర్తించి,ప్రణాళిక ప్రక్రియ చేపట్టారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నీరుకొండ సత్యనారాయణ, బస్వా ప్రసాద్, మైరాల కనకారావు, కార్యదర్శి రామరాజు వర్మ, టెక్నికల్ అసిస్టెంట్ కనూరి మంగాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద అశోక్ చక్రవర్తి, పలువురు రైతులు పాల్గొన్నారు.


## యూనియన్ బ్యాంకు 107వ వార్షికోత్సవం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏలేశ్వరం బ్రాంచ్ మేనేజర్ శివ నరసింహారెడ్డి అధ్యక్షతన 107 వ వార్షికోత్సవ సంబరాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా యు వి ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత పూర్వ కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 107 సంవత్సరాలుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ ప్రజలకు చిన్న మొత్తం పొదుపుతో ప్రజలకు ఎంతగానో సేవలు అందించింది అని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు గోపు శ్రీనివాస్ రావు, ఊర కృష్ణ బ్యాంకు ఫీల్డ్ స్టాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు..

– ప్రెస్ క్లబ్ ఘన నివాళి



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** తెలంగాణ ఉద్యమంలో తన రచనలు గాత్రం ద్వారా ఉత్తేజపరిచిన అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరనిలోటని ఏలేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు స్వర్ణపుడి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఏలేశ్వరంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అందెశ్రీకి మరణానికి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రముఖ భావకవి అందెశ్రీ తన రచనలు గాత్రం ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసారన్నారు. అందెశ్రీ ఒక గోవుల కాపరిగా తన జీవన ప్రస్థానాన్ని ప్రారంభించి సమాజ స్థితిగతులను అర్థం చేసుకుని పేదరికం, ఆకలి బాధల నుండి పుట్టిన అక్షర రూపంలో ప్రతిబింబజేసి ప్రతి ఒక్కరిని ఆలోచింపజేశారన్నారు. బ్రతుకు బరువు జీవితం విలువ తెలిపేలా ఆయన గాత్రం ద్వారా విన్న పాటలు కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందింపజేసే అన్నారు. అనేక సినిమాలకు పాటలు రాసి కోట్ల హృదయాలను కరిగించారన్నారు. కళాశాల చదువులకు నోచుకోని అందెశ్రీ రచనల ద్వారా కోటి రూపాయల నగదు పురస్కారం పొందిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.

# స్పటిక లింగ మహామహేశ్వరుని సన్నిధిలో శివపార్వతుల దివ్య కళ్యాణం



**-స్పటిక లింగ మహామహేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తులు**

**పెరవలి, మేజర్‌న్యూస్** : అన్నవరప్పాడు గ్రామంలో 16వ నెంబరు జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న అంబికా సమేత స్పటిక లింగ మహామహేశ్వరుని ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నవంబర్ 10 వ తేదీసోమవారం స్పటిక లింగ మహామహేశ్వరుని సన్నిధిలో అరుణాచలం నుండి వచ్చిన పండితుల ఆధ్వర్యంలో శివపార్వతుల దివ్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం లో పువ్వుల అలంకరణ కు తిరుపతి నుండి వచ్చిన ప్రత్యేకమైన నైపుణ్యం గల పనివారు అలంకరణ చేయటంతో ఆలయ ప్రాంగణం అంతా పూల పరిమళాలతో నిండింది. ఈ కళ్యాణ మహోత్సవం తిలకించడానికి భారీ స్థాయిలో భక్తులు వివిధ ప్రాంతాల నుండి గ్రామాల నుండి పోటెత్తారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులందరూ అక్కడ కొలువై ఉన్న మహా మహిమాన్వితమైన మహా మహేశ్వర స్పటిక లింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, ఇతర ధార్మిక కార్యక్రమాలు జరిపించారు. కార్తీక మాసం శివకేశవుల ఆరాధనకు అత్యంత పవిత్రమైన నెల. ఆలయ నిర్మాణ కర్త బొలిశెట్టి రామకృష్ణ దంపతులు ఆయన కుమారుడు ప్రసాద్ ఈ కళ్యాణ మహోత్సవాన్ని దగ్గర ఉండి జరిపించారు. ఈసందర్భంగా ఆలయ నిర్మాణకర్త బొలిశెట్టి రామకృష్ణ మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ కార్తీకపౌర్ణమి, ఆలయ వార్షికోత్సవం,మహాశివరాత్రి ఇలా ఏడాదికి మూడు పర్యాయాలు మాత్రమే స్పటిక లింగ స్పర్శ దర్శనం కలుగుతుందని మిగిలినరోజుల్లో స్వామివారు కోనేటిలో ఉంటారని అన్నారు. కార్తీక మాసం సందర్భంగా స్పటిక లింగ స్పర్శ దర్శనానికి విచ్చేసిన భక్తులు ప్రక్కనే ఉన్న అన్నవరప్పాడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి కూడా వచ్చి స్వామివారిని దర్శించుకుని అక్కడ జరిగిన కోటి దీపాల మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తుల రద్దీని నియంత్రించడానికి పెరవలి ఎస్ఐ ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెరవలి పోలీస్ వారు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈరోజుస్పటిక లింగమహేశ్వరుని, అన్నవరప్పాడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నిడదవోలు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సుధీర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులకు భారీఅన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మహిళలకు ఆత్మరక్షణపై శిక్షణ మరియు అవగాహన




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు ఆత్మ సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవివిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కరకుదురు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం కార్యక్రమాలలో భాగంగా మహిళలకు ఆత్మరక్షణ పై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓసివివి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలకు ఆత్మరక్షణ పై అవగాహన ఉండాలని ప్రతి స్త్రీ ధైర్యంగా ఉంటూ ఎలాంటి కష్టాలనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఈ విధమైన కార్యక్రమం స్త్రీలకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. కరకుదురు జడ్పీహెచ్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు డి.ఎస్.వి సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజం నైతిక,మానవత విలువలను కోల్పోతుందని వీటిని సంరక్షించ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, సమాజ సేవకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్కూల్ అసిస్టెంట్ జీవీఎల్ కాత్యాయని మాట్లాడుతూ మహిళలకు ఆత్మ సంరక్షణ ప్రధాన ఆయుధమని, విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కాశీరాణి మాట్లాడుతూ దేశంలో ఉన్నత స్థితిలో ఉన్న అనేక మంది నాయకులు ఎన్ఎస్ఎస్ పునాదిగా నిలబడ్డారని విద్యార్థులు మా గ్రామంలో సేవ చేయడానికి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా టైక్వాండో ట్రైనర్ నాగదేవి బిరుద మాట్లాడుతూ మహిళలకు చదువు ఎంత అవసరమో ఆత్మరక్షణ పై శిక్షణ కూడా అంతే అవసరమని అన్నారు. తదుపరి మహిళలకు సంరక్షణలో భాగంగా ప్రాథమిక శిక్షణను మరియు నైపుణ్యాలను, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు నేర్పించారు.

ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, గ్రామ సర్పంచ్ వి సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి అశ్విని, సీనియర్ గ్రామస్తులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# స్పటిక లింగ మహామహేశ్వరుని దర్శించుకున్న సూర్య బ్యూరో కొమ్మన సతీష్







**పెరవలి, మేజర్‌న్యూస్** : అన్నవరప్పాడు గ్రామంలో 16వ నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వేంచేసిన స్పటిక లింగ మహామహేశ్వరుని నవంబర్ 11 వ తేదీ సోమవారం సూర్య బ్యూరో కొమ్మన సతీష్ దర్శించుకున్నారు. ఆలయ నిర్మాణ కర్త బొలిశెట్టి రామకృష్ణ ఆయన కుమారుడు బొలిశెట్టి ప్రసాద్‌లు బ్యూరో కొమ్మన సతీష్ మిత్రబృందానికి స్వాగతం పలికి ఆలయ విశేషాలు వివరించారు. అనంతరం స్పటిక లింగమహామహేశ్వరుని చిత్రపటం ఇచ్చి సత్కరించారు. అనంతరం అదేప్రాంగణంలో ఉన్న అన్నవరప్పాడు వెంకన్నగా భక్తులుకొలిచే శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడ పురోహితులు సతీష్ కొమ్మన మిత్ర బృందానికి వేద ఆశీర్వచనాలు ఇచ్చి స్వామివారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం సూర్యదినపత్రిక విలేకరిసలాది ఉదయభాస్కరరావు, అన్నవరప్పాడు ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు పొపొప్పు నాగేశ్వరరావు,అన్నవరప్పాడు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు పొపొప్పు సూర్య నాగేశ్వరరావు, ఓసూరి బుజ్జి, రాజు, అయ్యప్ప, పులపర్తి బాబి తదితరులు పాల్గొన్నారు.

# కరకుదురు గ్రామంలో దంత వైద్య శిబిరం

**-నోటి పరిశుభ్రతపై అవగాహన కల్పించిన డాక్టర్ అడ్డాల**



**కాకినాడ, మేజర్ న్యూస్** : ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమాల్లో భాగంగా దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవివిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్విభాగం కరకుదురు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం కార్యక్రమాలలో భాగంగా దంత వైద్య శిబిరాన్ని మరియు నోటి పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శికెవిఎస్ లక్ష్మి రిబ్బన్ కత్తిరించి శిబిరాన్ని ప్రారంభించారు. తమ గ్రామానికి విచ్చేసి దంత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ బృందానికి, డాక్టర్ అడ్డాల సత్యనారాయణ గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న 50 మంది గ్రామస్తులకు ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ దంత పరీక్షలు చేశారు. తదుపరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోటి పరిశుభ్రత పైన్ తీసుకోవలసిన జాగ్రత్తలను డాక్టర్ అడ్డాల సత్యనారాయణ వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, గ్రామ సర్పంచ్ వి సత్య నారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆధ్యాపకులు డిఎస్వి సుబ్బారావు,పీడిజిసిడిఎల్‌కొర్ , ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాంఅధికారులు తేజేశ్వరరావు,డిఅశ్విని, సీనియర్ గ్రామస్తులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉమ్మడివారిపాలెంలో గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఏపీఐఐడిసి చైర్మన్ శేషారావు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** ముక్కామల శివారు ఉమ్మిడివారిపాలెం గ్రామంలో నవంబర్ 11వ తేదీ మంగళవారం తెదేపా నాయకుడు నరుకుల నాగరాజునూతనగృహప్రవేశ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థచైర్మన్,మాజీ శాసన సభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శేషారావు వెంటతెదేపా మండల పార్టీ అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ తెదేపానాయకులు నల్ల సురేంద్ర, ముక్కామల పీఎ సిఎస్ చైర్పర్సన్ వెంద్ర వెంకటరామూర్తి, నిడదవోలు చంటి, ఉమ్మడి రాముడు ఇతర తెదేప నాయకులు పాల్గొన్నారు.

# పెద్దాపురం మండలంలో నేటి నుండి సోషల్ ఆడిట్

**- ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్:**పెద్దాపురం మండలంలో ఈ నెల 12వ తేది నుండి ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ కె.వి.సూర్య నారాయణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ సోషల్ ఆడిట్ టీమ్‌లో ముగ్గురు సభ్యులు ఉంటారని, మండలంలో 23 గ్రామ పంచాయతీలలో ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ సుధీర్, జెఇ సతీష్ కుమార్‌లు పాల్గొన్నారు.